


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 01-12-2023 సంపుటి : 06 సంచిక : 83 పేజీలు : 8 వెల : రూ 3-00

## రెండో టన్నెల్ జాతికి అంకితం చేసిన సీఎం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30 – అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండో టన్నెల్ జాతికి అంకితం చేసి పైలాన్ ను ఆవిష్కరించి... గోరకల్లు రిజర్వాయర్ నుంచి అదనంగా 10,000 క్యూసెక్కులు వెరసి మొత్తం 20,000 క్యూసెక్కుల నీటిని అవుకు రిజర్వాయర్ కు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 567 కోట్ల రూపాయలతో పూర్తి చేసిన రెండో సొరంగం పనుల ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జలవనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర రెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబీబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ కుమార్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి,మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, నంద్యాల జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయ మనోహరి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి వెంట వున్నారు



## ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన చెన్నకేశవరెడ్డి, వారి తనయుడు..



విభారె న్యూస్ నవంబర్ 30 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..గురువారం రోజు అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ జాతికి అంకితం,గోరుకల్లు రిజర్వాయర్ నుండి అవుకు రిజర్వాయర్ కు20 వేల క్యూసెక్కుల నీటిని నంద్యాల జిల్లా మెట్టుపల్లి వద్ద విడుదల చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డిఓర్వకల్లుఎయిర్ పోర్టుకు మధ్యాహ్నం 11.45 గంటలకు చేరుకున్నారు.ఈసందర్భంగాఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో ముఖ్య మంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.. స్వాగతం పలికినవారిలో ఎమ్మిగనూరుఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతులు గరుడడ్రాగన్ ను వినియోగించుకోవాలి



-విభారె న్యూస్ కర్నూలు మా ప్రతినిధి నవంబర్ 30-వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాష్ట్ర రథసారథి శ్రీమతిదగ్గుపాటి పురందే శ్వరి కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ సూచనలతో కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ గూడూరు రూరల్ మండలం చనుగొండ్ల గ్రామం నందు వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈకార్యక్రమంలో మన భారతప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టినటువంటి గరుడ డ్రాగన్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందనీ దాని గురించి వివరించడం జరిగినది మన భారతప్రధాని నరేంద్రమోడీ గరుడడ్రాగన్ రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పది లక్షల రూపాయలకు గాను ఆరు లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో 90% బ్యాంకు రుణరూపంలో రైతులకు చేరువయ్యే విధంగా రైతులందరికీ అందుబాటులో ఉండే విధంగా దీనిని రూపొందించారని కనుక ప్రతి ఒక్కరైతు అవకాశాన్నీ వినియోగించుకోవాలని వివరించారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారిగా భాస్కర్ సన్మానించిన ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు తిమ్మరాజు లింగన్న రాము విరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ..



డిసెంబర్ 12వ తేదీ మధ్యాహ్నం 2గంటలకి విచారణ చేస్తామన్న ధర్మాసనం.. అప్పటి వరకు ఫైబర్ కేసులో బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు.. కేసు విచారణ జరిపిన జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిల బెంచ్

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి ఆర్థిక సహాయం

**జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30 – అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండో టన్నెల్ జాతికి అంకితం చేసి పైలాన్ ను ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరైన సందర్భంగా.... తన మంచి మనసును మరోసారి చాటుకుంన్నారు .అనంతపురం జిల్లా నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి తనకు 53 సంవత్సరాలని...ఒక కిడ్నీ మాత్రమే ఉందని... అది కూడా చెడిపోయిందని తీవ్ర నొప్పులతో బాధపడుతున్నానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురా గా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక మరియు ఇతర సహాయాలను అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.అలాగే



అవుకు మండలం గోకులదిన్నె గ్రామ నివాసితుడు గంగే గుర్రప్ప తన కుమార్తె హర్షిత 16 నెలల పాపని... చిన్న వయసులోనే తన కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోందని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని, ముఖ్యమంత్రి గారు సహాయం చేయాలని కోరగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి కిడ్నీ చికిత్స కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గంగే గుర్రప్ప కుమార్తె హర్షిత 16 నెలల పాప గుండె సంబంధిత వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్కును తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు అందజేశారుముఖ్యమంత్రి అంద చేసిన సహాయానికి ముఖ్యమంత్రికి మరియు జిల్లా కలెక్టర్ కి వ్యాధిగ్రస్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ముగిసింది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. 5 గంటల లోపు క్యూలైన్లలో నిల్చున్న వారికి మాత్రమే ఓటేసేందుకు అధికారులు అనుమతిస్తున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే.నేడు రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలైంది. సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో సాధారణ ఓటర్లతో పాటు సెలబ్రిటీలూ ఓటేసేందుకు పోటెత్తారు. సాధారణ పౌరుల్లా క్యూలో నిల్చొని మరీ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. 3,26,18,205 మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### 2న అఖిలపక్ష భేటీకి సన్నాహాలు



న్యూఢిల్లీ,నవంబర్30 పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో డిసెంబర్ 2న అఖిల పక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు గురువారం తెలిపాయి. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సీనియర్ నేతలు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్; వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌లు హాజరుకానున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.డిసెంబర్ 4 నుండి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశాల్లో వలసకాలం నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో మూడు బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంటులో 37 బిల్లులు పెండింగ్‌లో ఉండగా, వాటిలో 12 పరిశీలన మరియు ఆమోదం కోసం జాబితా చేయగా, ఏడు బిల్లులు ప్రవేశపెట్టడం, పరిశీలన, ఆమోదం కోసం జాబితా చేసినట్లు సమాచారం. 2023-24 సంవత్సరానికి గాను గ్రాంట్ల కోసం సప్లిమెంటరీ డిమాండుల మొదటి బ్యాచ్‌ను కూడా ప్రభుత్వం సమర్పించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

## ప్రముఖ నటుడు విజయ్ కాంత్ కన్నుమూత..



తమిళ స్టార్ హీరో, డీఎండీకే అధినేత విజయ్ కాంత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలిసిందే. ఇక పరిస్థితి విషమించడంతో ఆయన కన్నుమూశారు.విజయ్ కాంత్ హీరోగా పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యాడు. అంతేకాదు సినిమాల్లో రాణిస్తూనే.. మరోవైపు రాజకీయాల్లోను సత్తా చాటాడు. తమిళనాడు శాసనసభలో 2011 నుండి 2016 వరకు ప్రతిపక్ష నాయకునిగా భాద్యతలను నిర్వహించాడు. రాజకీయాలలోకి చేరక ముందు అతను సినిమాల్లో నటిస్తూనే, నిర్మాత, దర్శకునిగా తన సేవల్నీ అందించాడు.విజయ్ కాంత్ తమిళనాడులో ప్రస్తుతం దేశీయ ముర్పొక్కు ద్రవిడ కఝగం పార్టీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నాడు. విజయ్ కాంత్ విరుధచలం, రిషివేందియం శాసనసభ నియోజక వర్గాల నుండి రెండు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. 2015లో దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం రాజకీయ పార్టీ వ్యవస్థాపించాడు. ఆ పార్టీకి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అతనే. ఇక విజయ్ కాంత్ పూర్తి పేరు.. విజయరాజ్ అలగర్‌స్వామి 1952 ఆగస్టు 25లో జన్మించారు.ఇక విజయ్ కాంత్ కెప్టెన్ ప్రభాకర్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 01-12-2023

## ఎగ్జిట్ పోల్స్... ఖచ్చితత్వం ఎంత

దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసాయి. ఇప్పటికే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం పోలింగ్ పూర్తైంది. తెలంగాణలో ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎగ్జిట్ పోల్స్ అలా కాదు. పోలింగ్ రోజే ఓటరు మనోగతం తెలుసు కుంటూ సర్వే నిర్వహిస్తారు. ఎంపిక చేసుకున్న కొన్ని పోలింగ్ కేంద్రల వద్ద ఓట్ల నాడీని తెలుసుకుని ఒక అంచనాకు వస్తారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో సేకరించిన సమాచారంతో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయో లెక్కకడతారు. ప్రీపోల్ సర్వేలో ఎవరిని ప్రశ్నించాలనేది నిర్వాహకులు ముందే నిర్ణయించుకుంటారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువత, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, కులం, మతం, పేదలు, మధ్యతరగతి ఇలా వివిధ వర్గాల వారీగా ఓటర్లను ఎంచుకొని సర్వే చేస్తారు. కానీ ఎగ్జిట్‌పోల్‌లో అలా కాదు. పోలింగ్ రోజే, ఓటు వేసేందుకు వచ్చే వారిని మాత్రమే ప్రశ్నించి సమాచారం సేకరిస్తారు.సాధారణంగా పోలింగ్ పూర్తైన వెంటనే అందరి దృష్టి ఎగ్జిట్ పోల్స్ వైపు మళ్లుతుంది. ఎలక్షన్లకు ముందు వివిధ సంస్థల సర్వేలు హడావిడి చేస్తే, పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ అంచనాలు హీట్ పెంచుతుంటాయి. ఏపార్టీకి ఓట్లు ఎక్కవగా పోలయ్యాయి. ఓటర్లు ఎవరికి పట్టం కట్టబోతున్నారు. విజయం ఎవరిని వరించనుంది. ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది. ఇలాంటి ప్రశ్నల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ గురించి అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తుంటారు. ఈ క్రమంలో అసలు ఎగ్జిట్ పోల్స్ అంటే ఏంటి? వాటిని ఎలా నిర్వహిస్తారు ? ఎగ్జిట్ పోల్స్ చెప్పే లెక్కలు ఎంత వరకు నిజం.. అనే విషయాల గురించి తెలుసుకుందాం.ఎగ్జిట్ పోల్స్ అనేది ఒక నిర్దిష్ట ఎన్నికలలో ఓట్లు ఎలా పడ్డాయనే దాని గురించి ఇచ్చే సమాచారం. దీన్ని వార్తా సంస్థలు, ఇతర ఏజెన్సీలు నిర్వహించే ఓటరు సర్వేలు. ఎగ్జిట్ పోల్స్ ఓటింగ్ సరళి గురించి వివరణాత్మక సమాచారాన్ని అందిస్తాయి. తద్వారా విజేతలను అంచనా వేయడంలో సహాయపడతాయి. ఎగ్జిట్ పోల్ ఫలితాలు పూర్తిగా నమ్మదగినవి కానప్పటికీ, అవి ఎన్నికలకు సంబంధించిన అనేక అంశాల గురించి స్థూలమైన అంచనాను అందిస్తాయి.కొన్ని ప్రత్యేక సంస్థలు ఎన్నికలకు ముందు ప్రీపోల్స్, ఎన్నికల తర్వాత ఎగ్జిట్ పోల్స్ నిర్వహిస్తుంటాయి. ప్రీపోల్స్ సర్వేలు ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు చేపట్టే ప్రక్రియ. వివిధ రాజకీయ పార్టీల పొత్తులు, సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక ప్రభావం ఎలా ఉండబోతుందని విశ్లేషిస్తారు. పోలింగ్ తేదీ సమీపించినప్పుడు నియోజకవర్గాల వారీగా కొంతమంది ఓటర్లను ర్యాండమ్‌గా సెలెక్ట్ చేసుకుని ప్రీపోల్స్ నిర్వహిస్తారు. అయా నియోజకవర్గాల వారీగా ఓటర్లను కలుసుకుని ఏ అభ్యర్థి నిలబడతారు, ఏ పార్టీకి విన్నింగ్ ఛాన్స్ ఉందినే విషయాన్ని సేకరించి పోల్ రిజల్ట్ వెల్లడిస్తారు.మొత్తంగా చూస్తే ప్రీపోల్ సర్వేలతో పోలిస్తే ఎగ్జిట్ పోల్స్‌లో ఖచ్చితత్వానికి అవకాశం ఎక్కువగా ఉ ంటుంది. ఎగ్జిట్ పోల్ అంచనాలు రిజల్ట్‌కు దాదాపు దగ్గరగా ఉంటాయి. ఎన్నికల పోలింగ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరుగుతుంది. ఎగ్జిట్ పోల్ నిర్వాహ కులు దాదాపు అన్ని వర్గాల ఓటర్లు కవర్ అయ్యేలా వేర్వేరు సమయాల్లో ఓటర్ల స్పందనను తెలుసుకుం టారు. కానీ ఈ ప్రక్రియను ఎంత ఎక్కువ మంది పకడ్బందీగా, విస్తృతంగా నిర్వహిస్తేనే కచ్చితమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం తెలంగా ణతో సహా 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగుతు న్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాలకు పలు విడతల్లో పోలింగ్ జరగ్గా.. తెలంగాణ కు నవంబర్ 30న పోలింగ్ ముగిసింది. 7 నుంచి 5 గంటల వరకు సాగనుంది. పోలింగ్ ముగిసిన గంట తర్వాత అంటే సాయంత్రం 6 గంటలకు ఆయా సంస్థలు ఎగ్జిట్ పోల్ ఫలితాలు విడుదల చేస్తారు..

# జనవరి 1 నుంచి మరో ఐదేళ్లు

న్యూఢిల్లీ, నవంబర్ 30, ) కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని పేద ప్రజలకు శుభవార్త చెప్పింది. 2024 జనవరి 1 నుంచి మరో 5 సంవత్సరాల పాటు 81 కోట్ల మంది అర్హులకు నెలకు ఒకరికి 5 కిలోల చొప్పున రేషన్ ఉచితంగా అందించనున్నట్లు వెల్లడించింది. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద మరో ఐదేళ్లపాటు పేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం అందించనున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనకు వచ్చే ఐదేళ్లలో రూ.11.8లక్షల కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ నిర్ణయాలను అనురాగ్ ఠాకూర్ మీడియాకు తెలిపారు.ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను కేంద్రం.. దేశంలో కొవిడ్ విజృంభించిన సమయంలో పేదలకు అండగా ఉండేందుకు 2020లో ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద అర్హులకు ఒకరికి 5కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తోంది. ఈ పథకం 2023 డిసెంబర్ 31తో గడువు ముగియగా.. కేంద్ర కేబినెట్తాజా నిర్ణయంతో మరో ఐదేళ్లపాటు కొనసాగనుంది.ఇక, కేంద్రం, రాష్ట్రాల మధ్య పన్ను రాబడిని పంచుకోవడంపై నిర్ణయం తీసుకునే 16వ ఆర్థిక సంఘం విధివిధానాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అనురాగ్ ఠాకూర్తెలిపారు. 16వ ఆర్థిక సంఘం తన నివేదికను 2025 అక్టోబర్ నాటికి సమర్పిస్తుందన్నారు. 2026 ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే ఐదేళ్ల కాలానికి సిఫార్సులు చెల్లుబాటు అవుతాయని చెప్పారు.కాగా, డ్వాక్రా గ్రూపులకు వ్యవసాయ డ్రోన్‌లను అందించే పథకానికి కేంద్రం మంత్రివర్గం గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. 15వేల డ్వాక్రా గ్రూపులకు డ్రోన్లు అందించి.. వారికి శిక్షణ ఇవ్వనుంది. వ్యవసాయ అవసరాల కోసం రైతులకు ఈ డ్రోన్లను డ్వాక్రా గ్రూపులు అద్దెకు ఇవ్వనున్నాయి. 2023-24 నుంచి 2025-2026 మధ్యకాలంలో ఎంపిక చేసిన 15,000 డ్వాక్రా గ్రూపులకు డ్రోన్లు అందించనున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఇది ఇలావుండగా, కేంద్ర కేబినెట్ సమావేశంలో ఉత్తరాఖండ్ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ గురించి చర్చకు వచ్చిందని అనురాగ్ ఠాకుర్ తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోడీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారని వెల్లడించారు. ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో ఉన్నా కూడా.. సొరంగం వద్ద జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్ గురించి ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్సింగ్ ధామితో రోజుకు రెండు సార్లు మాట్లాడినట్లు మీడియా అడిగిన ప్రశ్నకు ఠాకుర్సమాధానమిచ్చారు. కాగా, కార్మికుల క్షేమంగా బయటికి రావడంతో మంగళవారం రాత్రి ఆనందం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అంతేగాక, కార్మికులకు ఫోన్ చేసి మాట్లాడారు ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసిందని చెప్పారు. టన్నెల్‌లో చిక్కుకున్న కార్మికుల ధైర్యం, సహనం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. వారంతా మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చాలా రోజుల నిరీక్షణ తర్వాత వారంతా ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఇలాంటి సవాళ్ల సమయంలో ఆయా కుటుంబాలు ప్రదర్శించిన ధైర్యం ప్రశంస నీయమన్నారు. రెస్క్యూ ఆపరేషన్‌లో ఎంతగానో శ్రమించిన సహాయక సిబ్బందికి సెల్యూట్ చేస్తున్నట్లు ప్రధాని మోడీ చెప్పారు. వారి ధైర్యం, సంకల్పమే కార్మిక సోదరులకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందన్నారు. ఈ మిషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మానవత్వం, టీంవర్క్ కు అద్భుతమైన ఉదాహరణగా నిలిచారంటూ ప్రశసించారు ప్రధాని మోడీ.

# మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధానమంత్రి ముఖ్య ఉద్దేశం

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మల సీతారామన్**






గోరంట్ల, నవంబర్ 30: ( )మహిళలను లక్షాధికారులు చేయాలన్నదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య ఉద్దేశమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల మండలంలోని బాలుర హై స్కూల్ నందు ఆవరణలోవికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానం ద్వారావికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో దేశంలోని వివిధ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిదారుల తో ప్రధానమంత్రి మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు గోరంట్ల నందు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుమునుపు కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన స్టాల్స్ ను కేంద్ర మంత్రివర్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్, ఫైనాన్స్ కార్యదర్శి ఎస్ఎస్ రావత్, రాష్ట్ర గృహ నిర్మాణ కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉమ్మడి జిల్లాలో జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ.విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రధాని మోదీ 15 నవంబర్ 2023 (జనజాతీయ గౌరవ్ దివస్ నాడు జార్ఖండ్ లోని ఖుంటి నుండి దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నింపడానికి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాల గురించి పౌరులకు తెలియజేయడం మరియు సాధికారత కల్పించడం లక్ష్యంగా దేశవ్యాప్త ఔట్రీచ్ చొరవ ఉంది. కేంద్ర ప్రభుత్వంప్రభుత్వ ప్రధాన పథకాలలో 100% సంతృప్త మైలురాళ్లు అధిగమించాలని పేర్కొన్నారుచేరుకోని వారిని చేరుకోవడం - వివిధ పథకాల కింద అర్హులైనప్పటికీ ఇప్పటివరకు ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడం.విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఆయుష్మాన్ భారత్- పి ఎం జె ఏ వై, పి ఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ( పి ఎం జీకే ఏ వై), పి యం ఆవాస్ యోజన ( పి యం ఏ వై ), పీ యం ఉజ్వల యోజన, పీ యం విశ్వకర్మ, పీ యం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డ్, పోషణ్ అభియాన్, జల్ సహా 10 ప్రభుత్వ పథకాలు ఈ చొరవలో అంతర్భాగంగా ఉన్నాయి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడానికి సంకల్పించి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 రోజుల పాటు నిర్దేశించిన ఈ యాత్ర ఈ నెల 27 నుండి దేశంలోని అన్ని నియోజకవర్గాలలోనియోజకవర్గానికి 2 చొప్పున తిరుగుతాయని, విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర వాహనాలు రోజుకు రెండు పంచాయతీల చొప్పున పకడ్బందీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మహిళా స్వయం సహాయక బృందాలకు డ్రోన్లను అందించడానికి కేంద్ర రంగ పథకం 15,000 మంది మహిళలకు డ్రోన్లను అందించే సెంట్రల్ సెక్టార్ స్కీమ్కు 28 నవంబర్ 2023 న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్వయం సహాయక బృందాలు ( ఎస్ హెచ్ జి లు), రూ. మహిళా ఎస్ హెచ్వాలను బలోపేతం చేయడానికి మరియు వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతికతలను తీసుకురావడానికి వ్యవసాయ ప్రయోజనం కోసం రైతులకు అద్దె సేవలను అందించడానికి 2024-25 నుండి 2025-26 వరకు 1261 కోట్లు.డ్రోన్ల కొనుగోలు కోసం మహిళా ఎసెహెచిలకు డ్రోన్ ఖర్చులో 80% మరియు ఉపకరణాలు /అనుబంధ ఛార్జీలు (రూ. 8 లక్షల వరకు) కేంద్ర ఆర్థిక సహాయం అందించబడుతుంది.ఎస్ హెచ్ జి ల క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ (సి ఎల్ యాఫ్ లు) బ్యాలెన్స్ మొత్తాన్ని నేషనల్ అగ్రికల్చర్(న్ఫ్రా) ఫైనాన్సింగ్ ఫెసిలిటీ (ఏ ఐ యాప్) కింద రుణంగా పెంచవచ్చు (3% వడ్డీ రాయితీతో) డ్రోన్లను ఎగరడానికి మరియు ఉపయోగించడానికి అవసరమైన శిక్షణ కూడా మహిళలకు అందించబడుతుంది.ఎంపిక చేసిన 1 మహిళా ాఊఉ సభ్యులు అందించబడతారు 5 రోజుల తప్పనిసరి శిక్షణతో కూడిన 15 రోజుల శిక్షణ డ్రోన్ పైలట్ శిక్షణ మరియు అదనపు 10-రోజులు పోషకాలు మరియు పురుగుమందుల అప్లికేషన్ యొక్క వ్యవసాయ ప్రయోజనం కోసం శిక్షణ.ఎలక్ట్రికల్ వస్తువుల మరమ్మతులు, ఫిట్టింగ్ మరియు మెకానికల్ పనులు చేపట్టాలనే ఆసక్తి ఉన్న మరొకరికి డ్రోన్ టెక్నీషియన్/అసిస్టెంట్ గా శిక్షణ ఇవ్వబడుతుంది.డ్రోన్ కంపెనీల ద్వారా డ్రోన్లను కొనుగోలు చేయడం, డ్రోన్ల మరమ్మతులు మరియు నిర్వహణలో ఎస్ఏహెచ్ఐలు ఎదుర్కొనే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటే, లీడ్ ఫర్టిలైజర్ కంపెనీలు డ్రోన్ సరఫరా చేసే కంపెనీలు మరియు ఎస్ హెచ్ఎల మధ్య వారధిగా పనిచేస్తాయి తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 1.57 లక్షల ఇళ్ళు నిర్మాణాలు జరిగింది స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా 1.53 పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా జిల్లాలో 27 వేల మంది లబ్ధి పొందారని పేర్కొన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద జిల్లాలో15,500 మంచి లబ్ధిదారులు ఉన్నారు. ప్రధానమంత్రి మోదీ జెన్ ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరలకే మందుల లభిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ఉజ్వల 2.0 పథకం ద్వారా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి చేతుల మీదుగా గ్యాస్ మరియు స్టౌ పంపిణీ లబ్ధిదారులకు సాయి లీల, సౌందర్య పంపిణీ చేశారు. లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు రెండు కోట్ల రూపాయలు విలువ చేసే అనంతరం పట్టణంలోని మోడీ ప్రచార రథాన్ని తిలకించారు. చౌకు ధర దుకాణాన్ని 1248003 కే సుగుణమ్మ తనిఖీ చేశారు. గుమ్మయగారిపల్లి క్రాస్ నందు చౌక ధర దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్

హైదరాబాద్, నవంబర్ 30రాష్ట్రంలోని 3 కోట్ల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నాగార్జునసాగర్ దగ్గర ఉద్రిక్తతలు.. కుట్రేనన్న కోమటిరెడ్డితెలంగాణ అసెంబ్లీ ఎన్నికల రోజున ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న నాగార్జునసాగర్ వద్ద ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏపీ పోలీసులు అర్ధరాత్రి సమయంలో నాగార్జున సాగర్ డ్యామ్ వద్దకు చేరుకొని నీటి విడుదలకు ప్రయత్నించారు. అడ్డు వచ్చిన ఎస్పీఎఫ్ పోలీసులపై వారు దాడి చేశారు. డ్యామ్ 13వ గేట్ వరకు తమ అధీనంలోకి వస్తుందని చెబుతున్న ఏపీ పోలీసులు ముళ్ల కంచె ఏర్పాటు చేశారు. కృష్ణా రివర్ బోర్డ్ డ్యామ్ నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగిం చినప్పటికీ.. ఏపీ పోలీసులు ఇలా చేయడం గమనార్హం. పోలింగ్ రోజున ఇలా చేయడం రాజకీయ కుట్రేనని.. ఓటమి భయంతోనే సాగర్ దగ్గర హైడ్రా మా చేస్తున్నారని.. ఏపీ, తెలంగాణ సెంటిమెంట్ రాజేసేందుకు కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు.119 నియోజకవర్గాలు.. 2290 మంది అభ్యర్థులు..తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు వచ్చేసింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న 2290 మంది అభ్యర్థుల భవితవ్యం ఏంటనేది ఓటర్లు నేడు డిసైడ్ చేయనున్నారు. ఉదయం 5.30 గంటలకే మాక్ పోలింగ్ ప్రారంభం కాగా.. ఏడు గంటల నుంచి పోలింగ్ మొదలవుతోంది. 35,655 పోలింగ్ బూత్‌ల్లో 3.26 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక




కేంద్రాల దగ్గర కేంద్ర బలగాలు విధుల్లో ఉన్నాయి.30 నియోజవకర్గాల్లో కీలక నేతలు పోటీలో..రాష్ట్రంలోని సుమారు 30 నియోజకవర్గాల్లో కీలక నేతలు బరిలో ఉన్నారు. ఏడుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్సీలు ఎన్నికల బరిలో ఉండగా.. 104 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు పోటీలో ఉన్నారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల వైపు జనం ఆసక్తిగా చూస్తున్నారు. గజ్వేల్‌లో ఈటల రాజేందర్ పోటీ చేస్తుండగా.. కామారెడ్డిలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటీ చేస్తుండటమే దీనికి కారణం. పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పోరు ఆసక్తికర ంగా మారింది.బరిలో ఉన్న కీలక మంత్రులు వీరే..కేటీఆర్ సిరిసిల్ల నుంచి బరిలో ఉండగా.. హరీశ్ ం ావు సిద్ధిపేట నుంచి పోటీ చేస్తున్నా రు. మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి బరిలో ఉండగా.. ఇంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. బాల్కొండ నుంచి మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఖమ్మంలో రవాణా్డి పోటీలో ఉన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నుంచి పోటీ చేస్తున్నారు.పోలింగ్ శా?తం పెరిగే ఛాన్స్?ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన 2014లో 69.50 శాతం పోలింగ్ నమోదైంది.

## పొన్నూరులో రాజకీయ గరం..గరం...

గుంటూరు, నవంబర్ 30,క్కడ అభివృద్ధి ఏదైనా రాజకీయం కావాల్సిందే..! అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య నలగాల్సిందే..! అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అధికార పక్షం వాదిస్తుంటే, అభివృద్ధి పేరుతో రాజకీయం చేస్తున్నారని ప్రతిపక్షం ధ్వజమెత్తుతోంది. అభివృద్ధి మాట దేవుడెరుగు గానీ, రాజకీయ నేతల హడావుడితో మాత్రం సామాన్యులు సతమతమవుతున్నారు.పొన్నూరులో రాజకీయం రంజుగా సాగుతుంది. అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ టినేతలు నువ్వా నేనా అంటూ ఢీ కొడుతున్నారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగినా రాజకీయాలు చుట్టుముడుతున్నాయి. మొదట ఆటో నగర్ ఏర్పాటు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మధ్య చిచ్చు పెట్టింది. ఆలయ భూముల్లో ఉద్దేశపూర్వకంగానే ఆటో నగర్ ఏర్పాటు చేస్తున్నారని ధూళ్లిపాళ్ల ఆరోపించారు. అంతేకాదు షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో ఎమ్మెల్యే కిలారి అవినీతికి పాల్పడుతున్నాడని విమర్శించారు.అక్కడితో ఆగలేదు ఈ పంచాయితీ. అవినీతి జరగలేదని సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయంలో ప్రమాణం చేశారు ఎమ్మెల్యే రోశయ్య. దీంతో ఆటో నగర్ ఏర్పాటు రెండు పార్టీల మధ్య పెద్ద చిచ్చు రేపింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు పెద్ద ఎత్తున సాగాయి. కొంత కాలం తర్వాత రాజకీయ విమర్శల జడివాన తగ్గిందిలే అనుకుంటుండగానే పొన్నూరులోని మెయిన్ రోడ్డు విస్తరణ రాజకీయ నేతల మధ్య విబేధాలకు కారణమైంది. వైసీపీ నేతలకు, కార్యకర్తలకు అనుకూలంగా రోడ్డు విస్తరణ చేస్తున్నారంటూ ధూళిపాళ్ల ఆరోపించారు. స్థానికులు కనీసం తమ వస్తువులను సర్ధుకునే సమయం కూడా ఇవ్వకుండా ప్రొక్లైనర్లతో పడేశారని ధ్వజమెత్తారు. అంతేకాదు వర్షాలు పడి అసంపూర్ణ పనులతో స్థానికులు నష్టపోయినా ఎమ్మెల్యే పట్టించుకోలేదని విమర్శించారు దూళిపాళ్ల.అయితే ప్రతిపక్ష నేత ఆరోపణలను ఎమ్మెల్యే కిలారి రోశయ్య ధీటుగానే సమాధానం ఇస్తున్నారు. గత పాతికేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ధూళిపాళ్ల పొన్నూరు మెయిన్ రోడ్డు ను కూడా విస్తరించ లేకపోయారన్నారు ఎద్దేవా చేశారు. తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా విస్తరణ పనులు చేస్తుంటే అడ్డుకుంటున్నారని ప్రత్యారోపణ చేశారు. ఇద్దరి మధ్య ఆరోపణలకు ఆటో నగర్ పోయి మెయిన్ రోడ్డు విస్తరణ వచ్చిందని స్థానికులు బాహాటంగానే చెప్పుకున్నారు. ఇలా ప్రతి అంశంపైనా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కస్సుమంటూ కాలుదువ్వటంపై స్థానికులు ఆశ్చర్య పోతున్నారు. తాజాగా నవంబర్ నెలలో మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టి 100 రోజులైనా పూర్తి కాలేదని ఆరోపిస్తూ ధూళిపాళ్ళ, జనసేన నేతలతో కలిసి మహా ధర్నా నిర్వహించారు.రోజే ధూళిపాళ్ళపై హత్యాయత్నం కేసు నమోదైంది. సంగం డెయిరీ వద్దకు బోనస్ అడగటానికి వచ్చిన రామునిపై దాడి చేశారని ఫిర్యాదు రావటంతో కేసు నమోదు చేశారు స్థానిక పోలీసులు. అయితే ఈ కేసులో హైకోర్టు ధూళిపాళ్లకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. సంగం డెయిరీ ప్రతిష్టను దిగజార్చేందుకే తప్పుడు కేసులు పెడుతున్నా రని ధూళిపాళ్ళ మండిపడ్డారు.రాజకీయాలు ఎలా ఉన్నా ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావటం లేదంటు న్నారు నియోజకవర్గ ప్రజలు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసమే రాజకీయ పార్టీలు పని చేస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. ఇద్దరి నేతల వాదోపవాదాలు ఎలా ఉన్నా, ప్రజలు మాత్రం అభివృద్ధి చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

## క్రాస్ రోడ్స్ లో భూమా వారసులు

కర్నూలు, నవంబర్ 30, వారసత్వ రాజకీయాలను కొనసాగించడం అంత సులువు కాదు. ప్రతి ఒక్కరికీ సాధ్యపడదు. కొందరే అందులో వారసత్వాన్ని అందిపుచ్చుకుంటారు. మరికొందరు మాత్రం వారసత్వ రాజకీయాలను కొనసాగించలేక చతికిలపడతారు. నంద్యాలలో భూమా కుటుంబం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటుంది. నంద్యాలలో ఒకప్పుడు భూమా నాగిరెడ్డి అంటే తిరుగులేదు. ఇటు నంద్యాల, అటు ఆళ్లగడ్డ రెండు నియోజకవర్గాల్లోనూ ఆ కుటుంబానిదే పై చేయి. నంద్యాలను భూమా నాగిరెడ్డి, ఆళ్లగడ్డలో భూమా శోభానాగిరెడ్డిలు తమ అడ్డాగా చేసుకుని ఎన్నికయ్యారు. పార్టీ ఏది అన్నది కాదు కేవలం వ్యక్తిగత ఇమేజ్ తోనే వారు రాజకీయంగా రాణించగలిగారు. అయితే ఇద్దరి హఠాన్మరణంతో ఆ కుటుంబంలో వారసులు మాత్రం అంత రాణించలేకపోయారు. ఆళ్లగడ్డలో భూమా శోభానాగిరెడ్డి ప్రమాద వశాత్తూ మరణించడంతో ఆమె స్థానంలో కుమార్తె భూమా అఖిలప్రియ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవమయ్యారు. తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో కేబినెట్ మంత్రి అయ్యారు. 2014లో గెలుపును గెలుపు అని చెప్పలేం. అదే భూమా అఖిలప్రియ టీడీపీ నుంచి 2019 ఎన్నికల్లో ఆళ్లగడ్డ నుంచి పోటీ చేసి గంగుల కుటుంబం చేతిలో ఓటమి పాలయ్యారు. దాదాపు 35 వేల మెజారిటీతో ఓటమి పాలు కావడం వెనక అనేక కారణాలున్నాయి. మంత్రి అయిన తర్వాత భూమా అనుచరులును పట్టించుకోకపోవడం, తల్లి అనుసరించిన బాట నడవకపోవడం ఆమెకు మైనస్ గా మారింది.. అలాగే భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డి 2017లో జరిగిన ఉప ఎన్నికలలో నంద్యాల నుంచి గెలుపొందారు. మంత్రులందరూ అక్కడ మకాం వేసి మరీ గెలిపించుకున్నారు. ఉప ఎన్నిక కావడంతో సహజంగా అధికార పార్టీకి అనుకూలమైన తీర్పు వచ్చింది. అదే బ్రహ్మానందరెడ్డి 2019 ఎన్నికల్లో శిల్పా రవిచంద్రారెడ్డి చేతిలో 30 వేలకు పైగా ఓట్లతో ఓటమి పాలయ్యారు. తన బాబాయి చూపిన బాటలో పయనించాల్సిన బ్రహ్మానందరెడ్డి మాత్రం అక్కడ పట్టు నిలుపుకోలేకపోయారు. దీంతో అతనికి ఓటమి తప్పలేదు. 2019 ఎన్నికల్లో భూమా కుటుంబం రెండింటిలో ఓటమి పాలయి కుటుంబ పరువు ప్రతిష్టలను మంటగలిపింది. . ఇక తాజాగా వచ్చే ఎన్నికల్లో భూమా బ్రహ్మానందరెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అక్కడ టీడీపీ ఇన్‌ఛార్జిగా పార్టీ నాయకత్వం ఎన్ఎండీ ఫరూక్ ను పార్టీ నియమించడంతోనే విషయం అర్థమయింది. దీనికి స్వయంకృతాపరాధమే కారణం. భూమా సన్నిహితులను వీళ్లు దూరం చేసుకుని శత్రువులను పెంచుకున్నారన్న ఆరోపణలున్నాయి. జనంలో ఉండకుండా, అనుచరులతో మమేకం కాకుండా సొంత వ్యాపారాలు చూసుకోవడం, వివాదాల్లో చిక్కుకోవడం, ఆస్తి సమస్యలు, భూ తగాదాలు ఇలా ఒక్కటేమిటి... అన్ని రకాలుగా భూమా వారసులు భ్రష?టు పట్టిపోయారన్న టాక్ రెండు నియోజకవర్గాల్లో వినపడుతుంది. ఇటు నంద్యాలలో ఇక భూమా కుటుంబం టిక్కెట్ ఆశలు వదులుకున్నట్లే. ఇక ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియకు టిక్కెట్ ఇస్తారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది. ఒక్క ఎన్నిక.. అదీ ఉప ఎన్నికలతోనే వీరిద్దరూ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



ఉయ్యూరు నవంబర్ 30 ( ) ఉయ్యూరు:ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో జరిగే జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలైన (కుర్చీలు మంచినీళ్లు) ఏర్పాటు చేయించాలని రాష్ట్ర ఉయ్యూరు కు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ,ఫిర్యాదు చేయడం జరిగిందని, శ్రీనివాస్ గౌడ్ఒక ప్రకటనలోతెలియజేశారు. అక్టోబర్ 11వ తేదీ 2023న ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ లోకాయుక్తకు చేసిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణ రెడ్డి చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మంగళగిరి వారిని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంగా నూతనంగా ఏర్పడిన జిల్లా భీమవరం, కలెక్టర్ కార్యాలయంలో సంవత్సరం గడిచినా,ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చేందుకు, అధికంగా ప్రజలు వస్తున్నప్పటికీ, కనీసం (మంచినీళ్లు కుర్చీలు )ఇలాంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయని విషయమై, ఉయ్యూరు కు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్, అక్టోబర్ 11వ తేదీన రాష్ట్ర లోకాయుక్త కు చేసిన ఫిర్యాదు చేయడం, జరిగింది. అని ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్రవ్యాప్తంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఆ జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల్లో నిర్వహిస్తుంది ."జగనన్నకు చెబుదాం "కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి 26 జిల్లాల కలెక్టర్లకు, తగు చర్యలు తీసుకోగలందులకు రాష్ట్ర లోకాయుక్త కుఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ విషయమై రాష్ట్రంలోని కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజల సౌకర్యార్థం 26 జిల్లాల కలెక్టర్లకు కమిషనర్ ఆఫ్ ల్యాండ్, అడ్మినిస్ట్రేషన్, మంగళగిరి వారు తగు చర్యలు చర్యలు తీసుకోగంలందులకు రాష్ట్ర లోకాయుక్తి కి ఫిర్యాదు చేయడం అయినది .అని జంపాన శ్రీనివాస్ గౌడ్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సింగనమల కోసం వెయిటింగ్...

అనంతపురం, నవంబర్ 30, అనంతపురం జిల్లాలో సింగనమల నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ నియోజకవర్గంలో విజయం సాధించిన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్న సెంటిమెంట్ బలంగా ఉంది. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శైలజనాథ్ ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.. రెండోసారి శైలజానాథ్ గెలవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున యామిని బాల విజయం సాధించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ తరపున జొన్నలగడ్డ పద్మావతి విజయం సాధించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇలా పలుదఫాలుగా ఆ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిస్తే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఇక్కడ ప్రజల నమ్మకం. అయితే ప్రస్తుతం ఎస్సీ నియోజకవర్గమైన సింగనమలలో తెదేపాలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశించే వారి సంఖ్య నానాటికి పెరుగుతూ వస్తుంది. నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం, నార్పల, సింగనమల, గార్లదిన్నె, ఎల్లనూరు, పుట్లూరు మండలాలు ఉంటాయి. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ ఆశించే వారి సంఖ్య ఎక్కువైంది. ప్రస్తుత రాజకీయాల పరిణామాల దృష్ట్యా చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ రావడం.. మాజీమంత్రి నారా లోకేష్ యువగలం పునర్ ప్రారంభం కావటం తెలుగుదేశం పార్టీ కి రాష్ట్రంలో కొంత పుంజుకున్నట్లు కనిపిస్తున్నాయి. రాష్ట్ర నేతల్లోనూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా పెరిగింది. దీంతో నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించే వారి సంఖ్య కూడా పెరిగింది. 2014 ఎన్నికల్లో సింగనమల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన యామిని బాల ప్రస్తుతం వైఎస్ఆర్సీపీలో కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో బండారు శ్రావణి తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడి ఓటమి చవిచూశారు. అనంతరం పార్టీలో అంతర్గత విభేదాలతో సింగనమల నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు తారాస్థాయికి చేరుకున్నాయి. పలుమార్లు సింగనమల పంచాయతీ చంద్రబాబు వరకు వెళ్ళింది. పలుమార్లు చంద్రబాబు చెప్పినా కానీ, నియోజకవర్గంలో అదే సీన్ రిపీట్ అవడంతో చంద్రబాబు నాయుడు సింగనమలలో బండారు శ్రావణికి ఇంచార్జ్ బాధ్యతలు తప్పించి ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గార్లదిన్నె మండలానికి చెందిన ముంటిమడుగు కేశవ రెడ్డి నార్పల మండలం చెందిన ఆలం నర్సా నాయుడు నాయుడుకి కమిటీలో వేశారు. ఈ కమిటీ వేయడంతో అనంతపూరం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో శ్రావణి వర్గం ఆందోళనకు దిగింది. ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన కార్యకలాపాలు అన్నీ కూడా వేరువేరుగా చేసుకుంటూ వెళ్తున్నారు. బండారు శ్రావణి తన వర్గంతో కార్యక్రమాలు చేపట్టడం.. మరోవైపు ద్విసభ్య కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఇలా గ్రూపులుగా విడిపోయి పార్టీ కార్యక్రమాలు చేస్తుండడంతో నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్ అయోమయ పరిస్థితిలో పడింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సాకే శైలజ తెదేపా తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని జిల్లాలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అరెస్టును తప్పుపడుతూ సాకే శైలజనాథ్ పలుమార్లు మీడియాలో ఖండించారు. ప్రస్తుతం సింగనమల నియోజకవర్గం నుంచి వైకాపా అరాచకాలు ఎండగడుతూ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు ఎమ్మెస్ రాజు దాటిగా వ్యవహరిస్తున్నాడు. ఆయన కూడా తనకు పార్టీ టికెట్ ఇస్తారన్న ఆశాభావంతో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో కలియ తిరుగుతున్నాడు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియోజకవర్గంలో ఇప్పటికైనా గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టే విధంగా నిర్ణయం తీసుకొని పార్టీని బలోపేతం చేయాలని నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు.

## బిగ్ బాస్ శివాజీకి అమరావతి లింక్...



విజయవాడ, నవంబర్ 30, బిగ్ బాస్ సీజన్ 7లో ఫైనల్స్ దగ్గర పడుతున్నాయి. దీంతో హౌజ్‌లో కంటెస్టెంట్స్ ఎంత అలర్ట్‌గా ఉంటారో.. బయట వారికి ఓటు వేసేవారు కూడా అంతే అలర్ట్‌గా ఉండాలి. బిగ్ బాస్ ప్రేక్షకులు వేసే ఓట్లు.. కంటెస్టెంట్స్‌ను నామినేషన్స్ నుంచి తప్పించడానికి ఎంత ఉపయోగపడతాయో.. వారిని ఫైనల్స్ తీసుకెళ్లడానికి కూడా అంతే ఉపయోగపడతాయి. అందుకే బయట ఉన్న శివాజీ టీమ్ అలర్ట్ అయ్యారు. మామూలుగా తమ కంటెస్టెంట్‌ను సపోర్ట్ చేయడం, వారు ఏం చేసినా కరెక్ట్ అని చెప్పడం, ఓట్లు వేయమని అడగడం మాత్రమే పీఆర్ టీమ్స్ లక్ష్యం. కానీ శివాజీ టీమ్ మాత్రం దీనికి మరింత కొత్తదనాన్ని యాడ్ చేసింది.బిగ్ బాస్ సీజన్ 7 ప్రారంభమయినప్పటి నుంచే శివాజీ మీద ప్రేక్షకుల్లో పాజిటివ్ అభిప్రాయం ఏర్పడింది. మిగతావారంతా తమకు ఇచ్చిన టాస్క్‌ను రూల్ బుక్ ప్రకారం ఆడితే.. శివాజీ మాత్రం అందులో కొత్తదనాన్ని వెతికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసేవారు. దీంతో బిగ్ బాస్ ప్రేక్షకుల్లో ఆయనకు సపోర్ట్ బాగా పెరిగిపోయింది. సీజన్ మొదలయిన కొన్ని వారాల తర్వాత శివాజీలాంటి ఆటతీరు ఎవరూ కనబరచకపోవడంతో ఆయనే విన్నర్ అని కూడా చాలామంది ఫిక్స్ అయిపోయారు. కానీ ఇంతలోనే పల్లవి ప్రశాంత్, యావర్‌లతో సావాసం.. ఆయనకు హౌజ్‌లోనే కాదు.. బయట కూడా నెగిటివిటీ తెచ్చిపెట్టింది. శివాజీ ఆడే ప్రతీ ఆటలో వారికి ఫేవర్ చేస్తున్నట్టుగానే అనిపించేది. గత కొన్నివారాలుగా ఆయన ప్రవర్తనలో చాలా మార్పులు వచ్చాయి. దీంతో ప్రేక్షకుల్లో నెగిటివిటీ మరింత పెరిగిపోయింది.బిగ్ బాస్ హౌజ్‌లో ఎవరూ పర్ఫెక్ట్ కాదు. అందరూ తమ తమ గేమ్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తుంటారు. ఒకవేళ తమ గేమ్ వేరేవాళ్లకు నచ్చకపోయినా.. లేదా వారి ప్రవర్తనలో ఏమైనా లోపాలు ఉన్నా.. ఇతర కంటెస్టెంట్స్ చెప్తారు. శివాజీ కూడా ఇతర కంటెస్టెంట్స్‌లో ఉన్న లోపాలను అలాగే చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఆయన చెప్పే పద్ధతి చాలామందికి నచ్చలేదు. నేనేం చేసినా కరెక్టే, నాకు చెప్పేంతవారు ఎవరూ లేరు అనే మనస్థత్వం శివాజీలో పెరిగిపోయిందనేది కొందరు ప్రేక్షకుల అభిప్రాయం. ఇతరులలో తప్పులు వెతికి చెప్పడం, తానేం చేసినా కరెక్ట్ అనుకోవడం ప్రేక్షకులకు నచ్చడం లేదు. అందుకే గత రెండు వారాల్లో ఆయన ఓటింగ్ శాతం కూడా చాలా తగ్గిపోయింది. దీంతో శివాజీ పీఆర్ టీమ్ అలర్ట్ అయ్యింది.'బిగ్ బాస్ షో చూస్తున్న, చూడకపోయినా ఈ నెంబర్(శివాజీ 'బిగ్ బాస్' ఓటింగ్ నెంబర్)కు మిస్డ్ కాల్ ఇవ్వండి. ఎందుకంటే నిరంతరం అమరావతి రైతులకోసం, ఆంధ్రప్రదేశ్ కోసం శ్రమించిన శివాజీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది" అంటూ వాట్సాప్, సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతుంది. శివాజీకి ఓటు వేసే నెంబర్‌ను అందరికీ ఫార్వర్డ్ చేస్తోంది ఆయన టీమ్. బిగ్ బాస్‌లాంటి షోలో గెలవడానికి ఓట్లు వేయించుకోవడం కోసం రాజకీయాలను మధ్యలోకి లాగుతున్నారని చాలామంది ప్రేక్షకులు ఫీలవుతున్నారు. పైగా ఆయనకు రాజకీయపరంగా సపోర్ట్ ఉండడం కూడా పెద్ద ప్లస్ అవుతుందని అనుకుంటున్నారు. ఈ మెసేజ్‌ను బట్టి చూస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బిగ్ బాస్ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని శివాజీని గెలిపించే ప్రయత్నం జరుగుతోందని అర్థం చేసుకోవచ్చు.అప్పట్లో ఏపీ రాజకీయాల్లో 'ఆపరేషన్ గరుడ' అంటూ సంచలనం సృష్టించిన శివాజీపై తెలుగు దేశం పార్టీ సపోర్టర్‌గా ముద్రపడింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో కొన్ని పార్టీలతో కలిసి కుట్రలు చేస్తుందని అప్పట్లో ఆరోపించాడు. టీడీపీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలు జరుగుతున్నాయని చెప్పాడు. ఆ తర్వాత ఒక ఛానల్ కు సంబంధించిన కేసులో అజ్ఞాతంలోకి వెళ్ళిన ఆయన చాలా రోజులు బయటకు రాలేదు. సినిమాలకు కూడా దూరమయ్యాడు. అయితే 2021, నవంబరు నెలలో అమరావతి రైతులు నిర్వహించిన మహా పాదయాత్రలో శివాజీ ప్రత్యక్షమయ్యాడు. వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశాడు. ఏపీకి అన్యాయం జరుగుతోందని వాపోయాడు.

## ఓటెత్తిన సెలబ్రెటీలు

హైదరాబాద్, నవంబర్ 30 తెలుగు చిత్రసీమకు కేరాఫ్ అడ్రస్ హైదరాబాద్. ఈ సిటీ తెలంగాణకు మాత్రమే రాజధాని కాదు... తెలుగు సినిమా పరిశ్రమకు అడ్డా కూడా! చిత్రసీమ ప్రముఖులు చాలా మంది నివసించే నగరం ఇది! వాళ్ళకు ఇక్కడ ఓటు హక్కు ఉంది. ఈ రోజు తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో వాళ్ళందరూ ఉదయాన్ని తమ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.కుటుంబంలో కలిసి వచ్చిన చిరంజీవిమెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులు ఇవాళ ఉదయం ఎనిమిది గంటలకు జూబ్లీ హిల్స్ క్లబ్బులో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కుటుంబంతో కలిసి ఆయన వచ్చారు. చిరు వెంట కుమార్తె శ్రీజ కూడా ఉన్నారు. చిరంజీవి తనయుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు ఓటు హక్కు వినియోగించుకుంటారని సమాచారం ఇచ్చారు. ఓటు వేయడం కోసం మైసూరులో జరుగుతున్న 'గేమ్ ఛేంజర్' చిత్రీకరణకు చిన్న విరామం ఇచ్చి మరీ ఆయన హైదరాబాద్ వచ్చారు.సగం మంది ఓటు వేయరా? – ఎన్టీఆర్ ప్రశ్నమ్యాన్ ఆఫ్ మాసెస్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ సైతం ఉదయాన్ని ఓటు వేశారు. భార్య ప్రణీత, తల్లి శాలినితో కలిసి పోలింగ్ బూట్ వద్దకు వచ్చారు. క్యూ లైనులో నిలబడిన ఎన్టీఆర్... అక్కడకు వచ్చిన మీడియా, అభిమానులతో సరదాగా ముచ్చటించారు. 'సగం మంది ఓటు వేయరా?' అని ప్రశ్నించారు.ఓటు వేయండి – ప్రజలకు అల్లు అర్జున్ విజ్ఞప్తిసినిమా ప్రముఖులలో అందరి కంటే ముందు పోలింగ్ బూత్ వద్దకు చేరుకున్నది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఉదయం ఏడు గంటలకు తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆయన వచ్చారు. సుమారు 20 నిమిషాల పాటు క్యూ లైనులో నిలబడ్డారు. ఓటు వేసిన తర్వాత వేలిపై ఉన్న సిరా గుర్తును ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి, దర్శకేంద్రుడు కె. రాఘవేంద్ర రావు, హీరో సుమంత్ తదితరులు సైతం ఉదయాన్ని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సతీమణి ఊహ, కుమారుడు రోషన్ మేకతో కలిసి శ్రీకాంత్ పోలింగ్ బూత్ వద్దకు విచ్చేశారు. ఉదయం ఓటు వేశారు.మరికొంత మంది ప్రముఖులు ఓటు వేయడానికి రెడీ అవుతున్నారు. సినిమా తారలు అందరూ క్యూ లైనులో నిలబడి మరీ ఓటు వేస్తున్నారు. మరి, మీ సంగతి ఏంటి? ప్రజలు అందరూ ఓటు వేసి తమ బాధ్యతను నిర్వర్తించాలని సినీ ప్రముఖులు పరోక్షంగా సందేశం ఇస్తున్నారు.

## వీధి కుక్కలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం: జనసేన.



గోనెగండ్ల నవంబర్ 30 విభారె న్యూస్ ప్రతినిధి:- గోనెగండ్ల మండల కేంద్రములో కుక్క కాటు బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని ప్రభుత్వ అధికారుల్లో చలనం లేదని జనసేన పార్టీ నాయకులు గానీగ భాష అన్నారు. శ్రీ చింతల మున్ని నల్లారెడ్డి స్వాములవారి సత్రంలో నిద్రించే ఇద్దరు భక్తులు, నిరాశ్రయులైన వృద్ధులపై తెల్లవారుజామున వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులకు జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వ హాస్పిటల్లో టీకాలు వేయించారు టీకాలు వేయించారు. వీధి కుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు .

## భక్త కనకదాసు కు ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి..



విభారె న్యూస్ నవంబర్ 30 ఎమ్మిగనూరు.. గురువారం రోజు భక్త కనకదాసు 536 జయంతి సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి పట్టణంలోని తన స్వగృహంలో నియోజకవర్గంలోని కురువ కమ్యూనిటీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు..

## 33వ వార్డు ప్రజలకు సూపర్ 6 పథకాలను తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బీ.వీ.



విభారె న్యూస్ నవంబర్ 30 ఎమ్మిగనూరు. జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డు యందు వార్డు కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి వార్డులోని ప్రజలతో మమేకమై వైసిపి పాలనలో ప్రజలుఎదుర్కొంటున్నసమస్యలనుఅడిగి తెలుసు కొని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సూపర్ 6 పథకాలను గురించి, ఈ పథకాల ద్వారాకలిగిప్రయోజనాలగురించివార్డులోని ప్రజలకుఎమ్మి గనూరునియోజకవర్గమాజీశాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి వివరించారు.

## మహానందిశ్వరునికి అన్నాభిషేకం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30-. మహానంది క్షేత్రంలో వెలసిన మహానందీశ్వర స్వామికి అన్నాభిషేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో వచ్చినటువంటి స్వామి వారి జన్మదిన ఆరుద్ర నక్షత్ర సందర్భంగా అనాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు. శాస్త్ర యుక్తంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాత హరికిషన్దంపతులుసహాయసహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు గంగిశెట్టి మల్లికార్జున వేద పండితులు శాంతారావు భట్ నాగేశ్వర శర్మ ఉప ప్రధాన అర్చకులు మరియు పాలకమండలి సభ్యుడు అర్జున్ శర్మ తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ సమీపంలో ఉన్న మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో నంద్యాలకు చెందిన మార్కెట్ ప్రసాద్ ఆధ్వర్యంలో కూడా అన్నాభిషేక కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కోసిగిలో యువకుడి దారుణ హత్య డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ తో దర్యాప్తు



కోసిగి,నవంబర్ 30(విభారె న్యూస్) మండల కేంద్రమైన కోసిగిలో జరిగిన యువకుడు దారుణ హత్య సంచలనంగా మారింది. అలాగే పోలీసులకు కూడా సవాల్ గా మారిందని చెప్పవచ్చు. గురువారం నాడు తెల్లవారుజామున కోసిగి గాంధీనగర్ లో నివాసం ఉన్న ఎల్లిపాయల అంజినయ్య ,నరసమ్మ దంపతుల కుమారుడు జిల్లేడాకుల నాగరాజు (22)అనే యువకుడు రేణుకా సినిమా థియేటర్ వెనుక వైపునకు బహిర్భూమి వెళ్లి పల్సర్ బండి (AP39RN5127)పై తిరిగి ఇంటికి వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు దారికాచి అటాక్ చేసి వేటకొడవళ్ళతో అతి దారుణంగా హత్య వేశారు. అయితే సమాచారం అందుకున్న ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య కోసిగి సి ఐ ఏరీసావలి తది తరులతోపాటు కోసిగి ఎస్సై సతీష్ కుమార్ తోపాటు మరో ఇద్దరు ఎస్సైలు, పోలీసులు, సంఘటన స్థలాన్ని చేరుకొని హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు .అలాగే కర్నూల్ నుండి వచ్చిన డాగ్ స్కాడ్ ,క్లూస్ టీమ్ చేత దర్యాప్తు ముమ్మరం చేశారు. డాగ్ మాత్రం హత్య జరిగిన ప్రాంతం నుండి కొంత దూరం గ్రామంలోకి ,మరి కొంతదూరం కాలనీ వైపు వెళ్లి తిరిగి హత్య జరిగిన ప్రాంతానికే వచ్చి కూర్చోవడం జరిగింది. రెండు సార్లు ప్రయత్నించిన డాగ్ కొంతదూరం వెళ్లి హత్య జరిగిన ప్రాంతానికే తిరిగి వచ్చి కూర్చోవడంతో పోలీసులు చేసేదేమీ లేక డాగ్ ను కర్నూల్ కు పంపించి వేశారు. కాగా ఎవరు ఈ హత్య చేసి ఉంటారన్న విషయం పోలీసులకు సవాల్ గాను, గ్రామ ప్రజలకు మిస్టరీగా మారిందని చెప్పవచ్చు. బాధిత కుటుంబీకులు మాత్రం తమకు ఎవరితోనూ గొడవలు లేవని ,ఇంత దారుణంగా చంపిన వారిని కఠినంగా శిక్షించాలని వారు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తము మృతదేహాన్ని ఆదోని ఆసుపత్రికి తరలించారు కాగా హతుడికి భార్య చిట్టి, ఇద్దరు ఆడపిల్లలు సంతానం ఉన్నారు. కోసిగి టౌన్ శివార్లలో ఈ హత్య జరగడంతో కోసిగి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. హత్యకు గురైన యువకుడిని చూడడానికి గ్రామ ప్రజలు తండోపతండాలుగా జాతరను తలపించే విదంగావేలాదిగా తరలి వచ్చారు.. ప్రజలను కంట్రోల్ చేయడానికి పోలీసులు అష్టకష్టాలు పడ్డారు. ఇందులో కోసిగికి చెందిన కొంతమంది ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి....





విభారె న్యూస్ నవంబర్ 30 ఎమ్మిగనూరు..స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డులో కార్తీక మాసం సందర్భంగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖంగా ఉండాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి కోరారు.

# విద్యాలయాలను కామ నిలయాలుగా మార్చిన లింగేశ్వర్ రెడ్డి నీ తక్షణమే అరెస్టు చేయాలి

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య , ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్




కర్నూలు, విభారె న్యూస్ నవంబర్ 30:విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన నారాయణ కాలేజీని కామకేలికి నిలయాలుగా మార్చిన నారాయణ కాలేజ్ కోర్ డీన్ లింగేశ్వర్ రెడ్డి పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య , ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గాయత్రి ఎస్టేట్ లోని నారాయణ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపిర్ భాషా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచిలి పాల్గొని మాట్లాడుతూ నారాయణ కాలేజీలో చదివితే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు లక్షలకు లక్షలు ఫీజు కట్టి నారాయణ కళాశాలలో చేర్పిస్తే మంచి క్రమశిక్షణతో విద్యాబుద్ధులు చెప్పించాల్సినటువంటి నారాయణ కాలేజీ కోర్ డీన్ లింగేశ్వర్ రెడ్డి తన అధికారాన్ని ఆర్థిక బలాన్ని అండగా చేసుకొని గత అనేక సంవత్సరాల నుండి విద్యార్థినిలను ,అక్కడ పనిచేస్తున్న మహిళా సిబ్బంది కి వివిధ మాయ మాటలు చెప్పి వారిని లోపర్చుకున్న సంఘటనలు పుంకాలు పుంకాలుగా ఉన్నాయని కావున ఇలాంటి సంఘటనల పైన జిల్లా పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపించి లింగేశ్వర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారి డిమాండ్ చేశారు నారాయణ కాలేజీ యాజమాన్యం మాజీ మంత్రి నారాయణ కర్నూల్లో కోర్ డీన్ లింగేశ్వర్ రెడ్డి రాసలీల పైన అవినీతి అక్రమాల పైన స్పందించాలని అతని ఆ పదవి నుండి వెంటనే తప్పించి నారాయణ కాలేజీలోని విద్యార్థినిలకు మహిళలకు రక్షణ కల్పించాలని వారి డిమాండ్ చేశారు, లింగేశ్వర్ రెడ్డి నారాయణ కళాశాల ఆవరణంలోనే కొత్తగా జాయిన్ అయిన అధ్యాపకురాలను అనేక మాయ మాటలు చెప్పి వారిని లోబడుచుకుంటున్న సంఘటనలు అతనికి లొంగని వారి పట్ల అనేక విధాలుగా చిత్రహింసలకు గురిపెట్టి కాలేజీ నుండి వారంతాకు వారే వెళ్ళిపోయేటట్టు చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి కావున కర్నూలు జిల్లా అధికార యంత్రాంగం ముఖ్యంగా పోలీసు వారు స్పందించి లింగేశ్వర్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపించి ఫోక్ షో చట్టం కింద నమోదు చేసి లింగేశ్వర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య నాయకురాలు అమినాభి, రేణుకమ్మ , సువర్ణ , రత్నమ్మ , ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు మునిస్వామి, అశోకు, రవికుమార్, శివరాజు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు చంటి, రాజశేఖర్, శివ, మహేష్, రాంబాబు, షేక్ మహబూబ్, చాందు, డిహెచ్ పిఎస్ నగర కార్యదర్శి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలు తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30-. గత రెండు రోజులుగా స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు కలసి నంద్యాల మండలములో గల ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు . భవ్య సీడ్స్, వినాయక అగ్రో ఏజెన్సీస్ మరియు బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు డి. రాజశేఖర్ మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, అలాగే విత్తన శుద్ధి చేసే ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణా మండలి నుండి అనుమతులు పొంది వుండాలని తెలియజేశారు. కార్యక్రమము లో బాగంగా వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ లో 03 లాట్ లలో హెచ్ కాటన్ స్ట్రిప్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో హెచ్ టీ నెగెటివ్ వచ్చినది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన శుద్ధి చేసిన తరువాత వచ్చే వ్యర్థాలకు ప్లాంట్ ని ఉపయోగించాలని, ప్రతి ఒక్క విత్తన శుద్ధి కేంద్రము యొక్క యజమాని విత్తన శుద్ధి కేంద్రానికి సంబందించిన అన్ని రిజిస్టర్లు నిర్వహించాలని తెలియజేశారు. అలాగే విత్తన శుద్ధి పూర్తి అయిన తరువాత మిగిలిన రెమినెన్ట్ విత్తనాలను కు సంబందించి కూడా రిజిస్టర్ నిర్వహించాలని తెలియజేశారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై విత్తన చట్టము 1966 మరియు విత్తన నియంత్రణ క్రమము 1983 ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చెత్త ట్రాక్టరు రాకుండానే చెత్త పన్ను ఎలా వసూలు చేస్తారు :టిడిపి ఫ్లోర్ లీడర్ మాబు వలి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 30 - నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడి వేడిగా జరిగింది. గురువారం మున్సిపల్ ఛైర్ పర్సన్ షేక్ మాబున్నిసా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండాలోని అంశాల్లో ఉన్న ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే మున్సిపల్ సిబ్బంది చెత్త పన్ను కట్టకుంటే చెత్తను ఇంటి వద్దే పడవేసి వెళ్తున్నారని, మున్సిపల్ సిబ్బంది ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, ఇంత పన్ను వసూలు చేస్తున్నా మళ్ళీ జనరల్ ఫండ్ నుండి గార్బేజ్ ఆటో టిప్పర్లకు 47.91 లక్షలు ఎలా చెల్లిస్తారని టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి చైర్మన్ ను నిలదీశారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన సర్వీస్ ప్రొవైడర్లకు ఏపీ హౌసింగ్ బోర్డు వారి ప్రత్యేక ఆర్థిక తోడ్పాటు ద్వారా సర్వీస్ ప్రొవైడర్లకు బకాయి ఉన్న 47.91లక్షలు చెల్లించాల్సి ఉందని కమిషనర్ వివరణ ఇవ్వగా వైస్ చైర్మన్ లేచి ఎన్ని ఆటోలు తిరుగుతున్నాయి, ఎన్ని రోజులు తిరిగాయి, ఇంటింటి చెత్త సేకరణ పన్ను ఎంత వసూలయ్యింది వాటి వివరాలు కౌన్సిల్ సమావేశం ముందు కమిషనర్ ఉంచకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. క్లాప్ ఆటోల స్థానంలో 5 ట్రాక్టర్ లు కోనేందుకు ఏపీ ఆగ్రోస్ కు అమౌంట్ కట్టినా నేటికీ ట్రాక్టర్ లు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 50 అడుగులు వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్డు సర్వే నంబర్ 753 లోని 7 1/2 సెంట్లు ఖాళీ స్థలానికి టిడిఆర్ నాలుగు రెట్లు నష్టపరిహారం ఇవ్వొచ్చని అలాకాకుండా బాధితులకు స్థలానికి ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయా గతంలో పద్మావతి నగర్ రోడ్డు వెడల్పుకు ఒక్కొక్కరు సెంటు, ముక్కాల్ సెంటు నష్టపోయారని వారందరికీ ప్రత్యామ్నాయ స్థలం ఇస్తారా అని కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ ప్రశ్నించడంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు. ఒకరికి ఓక రకం మరొకరికి మరో విదంగా చేయడం సరైన పద్ధతి కాదంటూ తప్పుబట్టారు. పట్టణంలో పారిశుధ్య కార్మికుల కొరత ఉన్నందున వారిని దినసరి వేతనం కింద నియమించుకునేందుకు కౌన్సిల్ ఆమోదం ముద్ర వేసింది. పట్టణ పరిధిలో విచ్చలవిడిగా సంచరిస్తున్న కోతులను పట్టుకునేందుకు నెల్లూరు జిల్లాకు చెందిన నక్కల విజయ్ అనే వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పబ్లిక్ హెల్త్ విభాగంలో ఏర్పడిన ఖాళీలను అవుట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసుకునేందుకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుబ్రమణ్యం, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈలు జయబారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. ఆర్ ఓ వెంకట కృష్ణ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190